## ఉప్పల్ చౌరస్తాలో స్కైవే..



### ఒక్కో పోలింగ్ కేంద్రంలో

# రెండు సీసీ కెమెరాలు

**ఎన్నికల సామగ్రి సిబ్బందికి అందజేత.. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు**

**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య**



రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఈవీఎంలను కేంద్రాలకు తీసుకుపోతున్న సిబ్బంది

రామంతాపూర్, నవంబర్ 29 : ఉప్పల్ అసెంబ్లీ పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. బుధవారం రామంతాపూర్ డీఆర్సీ కేంద్రం నుంచి ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. నియోజకవర్గంలోని 418 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 39 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. వీటిలో 158 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. స్థానిక పోలీస్ సిబ్బందితోపాటు మరో నలుగురు సీఆర్పీఫ్ సిబ్బంది బందోబస్తు చేస్తున్నారని వెల్లడించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక్కో పోలింగ్ అధికారి, సహాయక పోలింగ్ అధికారితోపాటు మరో ఇద్దరు అదనపు పోలింగ్ అధికారుల చొప్పున నలుగురు విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రంలో రెండు ఈవీఎంలు ఒక వీవీప్యాడ్ లు, ఉండటంతో పాటు సెక్టర్ ఇన్‌చార్జి వద్ద అదనపు ఈవీఎం ఉంటుందన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు అదనపు ఈవీఎం ఉపయోగిస్తారన్నారు. అదే కాకుండా 418 పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో 836 సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్య లు తీసుకుంటున్నామన్నారు. ఎప్పటికప్పుడు ఆర్వో కార్యాలయంతోపాటు జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ఎన్నికల అధికారికి అను సంధా నం చేస్తున్నామన్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగు తుందన్నారు. బోగారం హోలిమేరి కళాశాలలో స్ట్రాంగ్‌రూంకు బందోబస్తు మధ్య తరలిస్తామన్నారు.



హెచ్‌బీకాలనీ లక్ష్మీనగర్‌లో ఎన్నికలకు సిద్ధం చేసిన పోలింగ్ స్టేషన్

# ఓటింగ్‌కు సర్వం సన్నద్ధం.. !

● ఉప్పల్ నియోజకవర్గంలో 5,29,416 మంది ఓటర్లు.. 407 పోలింగ్ స్టేషన్లు ● అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

కాప్రా, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం 407 పో లింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఉప్పల్‌లో 171, కాప్రా లో 236 పోలింగ్‌స్టేషన్లలో ఎన్నికల నిర్వహణ అధికారు లు, సిబ్బందికి ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఈవీ ఎంలు, ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమం రామం తాపూర్‌లోని కేంద్రం నుంచి పోలింగ్ అధికారులకు, సిబ్బందికి బుధవారం రాత్రివరకు కొనసా గింది.

***మొత్తం 5,29,416 మంది ఓటర్లు***

ఉప్పల్ నియోజకవర్గంలో మొత్తం 5,29,416 మంది ఓటర్లు గురువారం జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 2,75,229 మంది పురుషులు, 2, 54,147 మంది స్త్రీలు, 40 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. 158 సర్వీస్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించేందుకు అధి కారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

***పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది***

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పోలింగ్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించబడిన పోలింగ్ కేంద్రా లకు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. వారితో పాటు ఆయా కేంద్రాలకు కేటాయించబడిన పోలీసు సిబ్బంది, సహాయక సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. పోలింగ్ బూత్‌లను ఎన్నికల సిబ్బంది గురు వారం జరిగే ఎన్నికలకు సిద్ధం చేసుకున్నారని సంబంధిత అధికారులు వెల్లడించారు.



కాప్రా ఎల్లారెడ్డిగూడ సమీపంలోని ఓ ప్రైవేటు స్కూల్ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం




హెచ్‌బీకాలనీలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల అధికారులు, పోలీసులు, ఇతర సహాయక సిబ్బందితో స్థానిక అధికారులు

### ఉప్పల్ బరిలో 32 మంది అభ్యర్థులు

కాప్రా, నవంబర్ 29: గురువారం జరగనున్న ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల బరిలో 32మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందుకోసం మొత్తం మూడు ఈవీఎంలను వినియోగిస్తున్నట్లు సమాచారం. ఈవీఎంలో మొదటి నుంచి నాలుగు క్రమసంఖ్యలు గల గడులను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి , భారతీయ జనతాపార్టీకి చెందిన అభ్యర్థి, భారత రాష్ట్రసమితి (బీఆర్ఎస్) అభ్యర్థి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులకు వరుసగా కేటాయించారు. వివిధ పార్టీల పక్షాన 12మంది పో టీ పడుతుండగా, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మరో 16 మంది ఎన్నికల బరిలో నిలిచారు. పోటీ ప్రధానంగా 3వ క్రమసంఖ్యగల గడిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థికి, 1వ క్రమసంఖ్యగల గడిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి, 2వ క్రమసంఖ్యగల గడిలో ఉన్న బీజేపీ అభ్యర్థిల మధ్య ఉండటంతో ఉప్పల్‌లో త్రిముఖ పోటీ ఉంది.